ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ, నవంబర్ 7: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు గల ఫ్యాషన్ డిజైనింగ్ పీజీ, డిప్లామా, ఫ్యాషన్, టెక్నాలజీ కోర్సులకు యువతులు, మహిళల నుంచి 2025 జనవరి బ్యాచ్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిఫ్ట్ డైరెక్టర్ కె.రాము యాదవ్ తెలిపారు. గురువారం నిఫ్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఈ వృత్తి విద్యా కోర్సులకు అధిక డిమాండ్ ఉందని ఈ కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగులు పేరుగాంచిన బొటిక్స్ రంగంలో యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. ఆసక్తి గల యువతీయువకులు వివరాలకు 90306 10033/22/55లో సంప్రదించవచ్చన్నారు.

పలు రైళ్లల్లో దొంగతనాలు

కాచిగూడ, నవంబర్ 7: స్పెషల్ రైల్లో ప్రయాణికురాలి నగదు, సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లి ప్రాంతానికి చెందిన నరేశ్‌గిగోలే భార్య శోభగిగోలే(39)మల్లాపూర్ స్పెషల్ రైల్లో కాచిగూడకు వస్తుండగా.. మార్గమధ్య ఉమ్రీ రైల్వేస్టేషన్‌లో బ్యాగును దొంగిలించారు. అందులో రూ.25వేలు, ఖరీదైన సెల్‌ఫోన్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

మన్మాడ్ రైల్లో....

మన్మాడ్ రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతానికి చెందిన సచిన్ భార్య అంబిక సచిన్‌గిరోడి(36) మన్మాడ్ రైల్లో కాచిగూడకు వస్తుండగా.. మార్గమధ్య బాసరలో బ్యాగు చూసుకునేసరికి 5 గ్రాముల బంగారు ఆభరణాలు, ఖరీదైన సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. గురువారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

మద్యం సేవించిన వాహనదారులకు జరిమాన, జైలు

కాచిగూడ,నవంబర్ 7: మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు కోర్టు జరిమాన, జైలు శిక్ష విదించింది. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల కాచిగూడ, బర్కత్‌పుర తదితర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 22 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. బుధవారం నాంపల్లి 7వ జేఎఫ్‌ఎంసీ కోర్టులో హాజరుపరుచగా 17 మందికి రూ.2100 రూపాయల జరిమాన, ఇద్దరు వ్యక్తులకు 2 రోజులు, ముగ్గురికి 4 రోజులు జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు.

ఆకట్టుకున్న ఏకం అర్ధనారీశ్వరం నృత్యం

హిరణ్మయి నృత్యాలయ ఆధ్వర్యంలో గురువారం రవీంద్ర భారతిలో జరిగిన ఏకం అర్ధనారీశ్వరం నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సంగీత నాటక అకాడమీ చైర్మన్ పుంజాల ఆలేఖ్య, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి ఏకం అర్ధనారీశ్వరం నృత్యరూపకాన్ని పారంభించారు. హిరణ్మయి నృత్యాలయ వ్యవస్థాపకురాలు, నాట్యాచార్య ప్రియాంక బర్ధే ఆరోసారి అర్ధనారీశ్వర ప్రదర్శన వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అంతరించిపోతున్న పూర్వీకులు ప్రసాదించిన లలిత కళలను నాట్యగురువులు, ప్రభుత్వాలు పరిరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు.నేటి యువతరానికి సాంస్కృతిక సంప్రదాయాలు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం నాట్యగురువు పశుమర్తి శేషుబాబు, విశేష్ సిన్నా తదితరులు పాల్గొన్నారు. సభకు అలంపూర్, కాశీ, తుల్జాపూర్, మధురై అండ్ కలోకత్తా శివశక్తి క్షేత్రాల పురణాల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. *– రవీంద్రభారతి,నవంబర్ 7*

ఎలక్ట్రిసిటీ ఉద్యోగి ఉద్యోగ విరమణ

తాళ్లగడ్డకు చెందిన నారెడ్డి దుర్గాదాస్ యాదవ్ విద్యుత్‌శాఖలో 42 ఏండ్ల పాటు సేవలందిస్తూ పలు పదవులు నిర్వహించి అక్టోబర్ 31న ఉద్యోగ విరమణ పొందాడు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సన్మాన సభలో తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. దుర్గాదాస్ యాదవ్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో తనకు సహకరించిన తన తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తోటి ఉద్యోగులు, యూనియన్ నాయకులు దుర్గాదాస్‌ను కుటుంబసమేతంగా ఘనంగా సన్మానించారు. *– కార్వాన్, నవంబర్ 7*

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కాచిగూడ, నవంబర్ 7: అనారోగ్యంతో రైల్వేస్టేషన్‌లో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)జూకల్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం చివర్లో అనారోగ్యంగా ఉంటూ బుధవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై నీలి రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కాచిగూడ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గోల్నాక, నవంబర్ 7: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన ప్రకారం.. గురువారం అంబర్ పేట ఛేనంబర్ చౌరస్తా షర్టన్ హోటల్ సమీపంలో ఓ గుర్తుతెలియని మృతదేహం పడి ఉందన్న సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. మృతుడి వయస్సు దాదాపు 30 నుంచి 35 ఏండ్ల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. గుర్తు తెలియని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఆచూకీ తెలిసినా, వివరాలు లభించినా అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

జీవితాలను ఉన్నతంగా మలుచుకోవాలి

సదస్సులో మాట్లాడుతున్న సైకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్

చార్మినార్, నవంబర్ 7: ఇతరులకు మనం మార్గదర్శకులుగా మారాలంటే మనం ఏర్పర్చుకున్న లక్ష్యాలను సాధించినప్పుడే సాధ్యమవుతుందని సైకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. గురువారం ప్రభుత్వ సిటీ కాలేజీలో సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ సెల్ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు, యువతీయువకులు చిన్న చిన్న విషయాలకే అధికంగా ఒత్తిడికి లోనవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఫలితంగా తమ లక్ష్య సాధనలో వెనుకంజ వేస్తున్నారని తెలిపారు. లక్ష్యాలను సాధించుకోవడానికి సరైన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని, వాటిని అందుకోవడానికి నిరంతరం ప్రతి అంశాన్ని విశ్లేషించుకోవాలని సూచించారు. ఎక్కడైనా విషయం సమస్యగా గుర్తిస్తే దాని పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. మెహమాటంతో వాటిని పక్కన పెడితే మన లక్ష్య సాధన మార్గంలో దూరంగా జరుగుతున్నట్లు గ్రహించాలన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవితం, నిబద్ధతతో కూడిన శ్రమలపైనే విజయవకాశాలు ఆధారపడి ఉంటాయని తెలిపారు. ఒత్తిడికి లోనై పలువురు విద్యార్థులు జీవితాలను దూరం చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. డిప్రెషన్‌కు గురైయ్యే విద్యార్థులు విషయ పరిజ్ఞానం కోసం అధ్యాపకులను సంప్రదించి వాటిని పరిష్కరించుకోవాలని, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలబాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఐజాజ్ సుల్తానా, ఐక్యూసీ కోఆర్డినేటర్ నీరజ, శంకర్‌కుమార్, కృష్ణవేణి, కోటేశ్వరరావు, లతారాణి, తిరుపతి, అవినాష్, లక్ష్మినారాయణ, భూపాల్, అనిల్, మలిల్లార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో రాజకీయ పార్టీలు పాల్గొనాలి

మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం,తదితరులు

మల్లిఖార్జుననగర్‌లో సర్వేను అధికారులతో కలిసి ప్రారంభించిన మాజీ ఎంపీ వి.హనుమంతరావు

కాచిగూడ/అంబర్‌పేట/మెహిదీపట్నం, నవంబర్ 7: రాష్ట్రంలో ప్రారంభమైన సమగ్ర కుల గణన సర్వేలో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. గురువారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా గుజ్జ సత్యం హాజరై మాట్లాడుతూ.. కులగణనకు వ్యతిరేకమైన పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి, వారిని రాజకీయ సమాధి చేయడానికి బీసీలందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, మురళీకృష్ణ, పండరినాథ్, సూర్యనారాయణ, జానయ్య, బీసీ నాయకులు పాల్గొన్నారు.

విపక్షను రూపుమాపడానికే కులగణన

అంబర్‌పేట : విపక్షను రూపుమాపడానికే తెలంగాణలో కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లిఖార్జుననగర్‌లో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డా.సి.రోహిన్‌రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, డీసీ మారుతీ దివాకర్, నోడల్ అధికారి రజిత తదితరులతో కలిసి ఇంటింటికి వెళ్లి కులగణనకు సంబంధించిన స్టిక్కర్‌ను అతికించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, పుల్ల నారాయణస్వామి, దిడ్డి రాంబాబు, పులిజగన్, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగిన సమగ్ర సర్వే

మెహిదీపట్నం : కుటుంబ సమగ్ర సర్వే గురువారం రెండోరోజూ నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల్లో కొనసాగింది. జీహెచ్‌ఎంసీ సర్కిల్-13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఇండ్లకు స్టిక్కరింగ్ చేశారు. లంగర్‌హౌస్, నానల్‌నగర్, ఇబ్రహీంబాగ్, రాందేవ్‌గూడ ప్రాంతాల్లో ఈ పనులు నెమ్మదిగా కొనసాగాయి. అదే విధంగా నాంపల్లి నియోజకవర్గంలోని మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి, విజయ్‌నగర్‌కాలనీ, అహ్మద్‌నగర్, రెడ్‌హిల్స్ డివిజన్‌లలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది సమగ్ర సర్వేలో భాగంగా ఇండ్లకు స్టిక్కరింగ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్ తదితరులు

కాచిగూడ, నవంబర్ 7: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని నింబోలిఅడ్డా తదితర బస్తీల్లో గురువారం పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లోని నీటి సమస్యను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, కనీస సదుపాయాలను కల్పించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, ఆర్.సంతోశ్, భీంరాజ్, సూలం రవి యాదవ్, శ్రీను, పండిత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సరి చేయాలి

డీసీకి విన్నవించిన రాజకీయ పార్టీల నాయకులు

పార్టీల నాయకులతో సమావేశమైన డీసీ మారుతీ దివాకర్

అంబర్‌పేట, నవంబర్ 7:ఓటర్ల జాబితాలో నెలకొన్న తప్పొప్పులను సరిచేసేలా చర్యలు తీసుకోవాలని అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్‌కు పలు రాజకీయ పార్టీల నాయకులు విన్నవించారు. ఓటరు జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్‌పై సర్కిల్ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో డీసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకుడు ఏడెల్లి అజయ్‌కుమార్ బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని బూత్ నెంబర్-41లో నెలకొన్న తప్పులను డీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ బూత్‌లో చనిపోయిన వారి 31 ఓటర్లు మళ్లీ రిపీట్ అయ్యాయని, వేరే ఏరియాకు చెందిన ఓటర్లను తీసుకువచ్చి ఈ బూత్‌లో వేశారని చెప్పారు. వీటిని వెంటనే సరి చేయాలని సూచించారు. డీసీ మాట్లాడుతూ.. ఈ నెల 29వ తేదీ వరకు ఓటరు జాబితాలో నెలకొన్న తప్పొప్పులు, సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్‌ఓ బి.రవీందర్, బీజేపీ నాయకుడు ఇ.అజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్, బీఆర్‌ఎస్ నాయకుడు కె.శ్రీహరి, ఎంఐఎం నుంచి మహ్మద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

తపస్య కాలేజీ స్నాతకోత్సవం

రవీంద్రభారతి, నవంబర్ 7: రాష్ట్ర ప్రభుత్వం తీసురానున్న స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు అధిక ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అన్నారు. యువత తమలోని స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకున్నప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలుతారని ఆయన అభిప్రాయపడ్డారు. తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్ స్నాతకోత్సవ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి , ఉస్మానియ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కమతం శ్రీనివాస్, తపస్య విద్య సంస్థల డైరెక్టర్ ఓగూరి శ్రీహరి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పట్టభద్రులైన 800 మంది విద్యార్థులకు పట్టాలను బాలకృష్ణారెడ్డి అందజేశారు.

విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.బాలకృష్ణారెడ్డి, తపస్య విద్యాసంస్థల డైరెక్టర్ ఓగూరి శ్రీహరి

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

మెహిదీపట్నం, నవంబర్ 7:ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఐఎం పార్టీ ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ అన్నారు. గురువారం నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్‌కు చెందిన అమీర్‌బేగ్ సీఎం రిలీఫ్‌ఫండ్ పథకంలో మంజూరైన రూ.75వేల చెక్కును ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలతో ప్రజల సేవలో నిత్యం నిమగ్నమై ఉంటున్నామన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

మెహిదీపట్నంలో వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య

మెహిదీపట్నం, నవంబర్ 7: ట్రాఫిక్ పోలీసులు నియమ నిబంధలను కచ్చితంగా పాటించాలని వాహనదారులను హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు ఆసిఫ్‌నగర్, టోలిచౌకి, లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీసులు గురువారం పలు ప్రాంతాల్లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. రాంగ్‌రూట్‌లలో ప్రయాణిస్తున్న వారిని పట్టుకుని జరిమానాలను విధించడమే కాకుండా మరోసారి వస్తే వాహనాలను సీజ్ చేసి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అదే విధంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతున్న వారిపై చలాన్లు వేస్తున్నారు. గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణాగౌడ్, అంజయ్య, సుధాకర్ రావులు మెహిదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, రేతిబౌలి, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

అవినీతికి పాల్పడితే చర్యలు

పెట్లబుర్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ రెడ్డి

సస్పెండైన సిబ్బంది వివరాలను వెల్లడిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ రెడ్డి, ఆర్‌ఎంఓ అమృత

చార్మినార్, నవంబర్ 7: ఆసుపత్రిలో ఏ స్థాయిలో అవినీతి కొనసాగినా సహించబోమని ప్రభుత్వ ఆధునిక ప్రసూతి ఆసుపత్రి, పెట్లబుర్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రజినీరెడ్డి హెచ్చరించారు. ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చే వారి బంధువుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఆర్‌ఎంఓ అమృతతో కలిసి విచారణ చేపట్టినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. విచారణలో భాగంగా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న చికిత్స నిమిత్తం వచ్చిన నలుగురి బంధువుల నుంచి డబ్బులు డిమాండ్ చేశారని రుజువు కావడంతో వారిని వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేశామని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చే వారు ఎవరికీ ఎలాంటి నగదు, ఇతర లబ్ధిదాయక వస్తువులను ఇవ్వాలని కాని, ఎవరైనా డిమాండ్ చేస్తే ఆర్‌ఎంఓ దృష్టికి కాని, సూపరింటెండెంట్ దృష్టికి కాని ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలోని ప్రతి ఫ్లోర్‌లో రోగుల సమస్యలను పరిష్కరించడానికి వారికి మరింత వైద్య సహాయం కోసం ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. బాక్సుల్లో ఎవరైనా వారి సమస్యలను తెలియజేస్తూ ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. బాక్సులను ప్రతి వారంలో రెండురోజులకు ఒకసారి ఓపెన్ చేస్తామని, ఆసుపత్రిని సందర్శించేవారు అందించిన తగు సూచనలు అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

ఏఎంఎస్ టెండర్ విధానాన్ని తక్షణమే నిలిపి వేయాలి



జలమండలిలో ప్రవేశ పెట్టిన ఏఎంఎస్ టెండర్ విధానాన్ని తక్షణమే నిలిపివేసి పాత పద్ధతిని ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ జలమండలి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర జలమండలి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జేఏసీ మీడియా ఇన్‌చార్జ్ సెక్రటరీ పొల్కం శ్రీనివాస్ మేరు వినతిపత్రాన్ని సమర్పించారు. *–(అబిడ్స్,నవంబర్ 7)*

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తుల తిష్ట

అబిడ్స్, నవంబర్ 7: నగర శివారులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తిష్ట వేసిన ప్రైవేట్ వ్యక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని బీజేపీ సీనియర్ నాయకులు సంజెపాక రామస్వామి డిమాండ్ చేశారు. గురువారం గోషామహల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్న భూముల రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ ప్రస్తుతం అంతా ప్రైవేట్ వ్యక్తుల చేతిలో కేంద్రీకృతం కావడం వలన ప్రభుత్వ ఖజానాకు నష్టం ఏర్పడుతుందని ఆయన ఆరోపించారు. సబ్ రిజిస్ట్రార్‌లు, ప్రభుత్వ ఉన్నత అధికారుల స్వీయ పర్యవేక్షణ లోపించడం వలన ప్రైవేట్ వ్యక్తుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ రిజిస్ట్రార్‌లకు సహాయ సబ్ రిజిస్ట్రార్‌ల మాదిరిగా అంతా వారై పెత్తనం చెలాయిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారన్నారు. ప్రధానంగా రాజేంద్రనగర్, గండిపేట, శేరిలింగంపల్లి, పటాన్ చెరువు, మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ప్రైవేట్ వ్యక్తుల అరాచకాలు మితిమీరి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నకిలీ ఆయిల్ విక్రేతలపై కేసు

కాచిగూడ,నవంబర్ 7: బ్రాండెడ్ కంపెనీ పేరుతో నకిలీ ఆయిల్ తయారు చేసి విక్రయిస్తున్న వ్యక్తులపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్ తెలిపిన ప్రకారం.. తల వెట్రుకలు పెరగడానికి ముంబై నగరంలో 'ఓక్‌హార్ట్ రిజనేరేటివ్ ప్రైవేటు లిమిటెడ్' పేరుతో ఓ కంపెనీ స్థాపించారు. అయితే నకిలీ ఓక్‌హార్ట్ రిజనేరేటివ్ కంపెనీ పేరుతో కొందరు వ్యక్తులు నగరంలోని పలు ప్రాంతాల్లో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అదేవిధంగా కాచిగూడలోని పలు ప్రాంతాల్లో అమ్ముతున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బుధవారం రాత్రి ఓక్‌హార్ట్ రిజనేరేటివ్ ప్రైవేటు లిమిటెడ్ జనరల్ మేనేజర్ హర్పాల్‌సింగ్ కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామికి సన్మానం

*కాచిగూడ, నవంబర్ 7 :*ప్రజల సహకారంతో సదర్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి అన్నారు. యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో నారాయణగూడలో నిర్వహించిన సదర్ సమ్మేళనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి సహకరించినందుకు డీసీపీ డాక్టర్ బాలస్వామిని యాదవసేవా సంఘం ప్రతినిధి చిట్టబోయిన వినోద్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రవి యాదవ్, రవీందర్, పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో నాంపల్లి ఎమ్మెల్యే ప్రచారం

మెహిదీపట్నం, నవంబర్ 7:మహారాష్ట్రలోని ధులియా నియోజకవర్గంలో ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్‌షా తరపున గురువారం నాంపల్లి నియోజకవర్గం మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో హైదరాబాద్ కార్పొరేటర్‌లు ఎండీ.నసీరుద్దీన్, సయ్యద్ సోహైల్ ఖాద్రి పాల్గొన్నారు.

COLLEGE OF LAW FOR WOMEN - AMS
F2, 2-2-18/50, D.D.Colony, Hyderabad - 13

SPOT ADMISSIONS FOR LEFT OVER SEATS -2024-2025

S.NO	COURSE	OC	BC					SC	ST	TOTAL
			A	B	C	D	E			
1	LL.M Constitutional Law	1	-	3	-	-	-	-	-	4
2	LL.M Labour & Employment Laws	-	-	-	-	1	-	-	-	1

Spot admission seats shall be filled as per merit and reservation category. In case candidates of a particular reservation category are not available the seat shall be allotted to other candidates as per Government rules.

Eligibility for Spot Admissions: Should have been (i) qualified in TG PGLCET – 2024 (ii) Paid spot admission fee to the Convener (iii) Registered for spot admission at the following link: **https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=AMSH**

Process of admissions: (i) Submit your application at the college before 12.00 pm. on 18.11.2024.(ii) Allotment of seats shall be notified by 5.00pm on 18.11.2024 at the college notice board (iii) Report to the college by 12.00pm on 19.11.2024 along with (a) fee payment challan (b) Originals of Educational and Caste certificate, Transfer Certificate (TC) and 3 sets of Xerox copies and (2) passport size photos.

For further details: visit website:**https://lawcetadm.